
# అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శుక్రవారం 28 అక్టోబర్ 2022 — పేజీలు : 04


# ఒకనాటి హితులే... ఖతం చేశారు

**-రామకృష్ణారెడ్డి హత్యకేసులో వీడిన మిస్టరీ..!**
**-పోలీసుశాఖపై ఆరోపణలకు బదులేది ?**



హిందూపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఒకనాడు సని స్నేహితంగా వున్న వారే కాలక్రమంలో శత్రువులుగా మారిపోయి ఖతం చేశారని వైసిపి హిందూపురం మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య కేసులో పోలీసులు వెల్లడించిన కారణాలు. వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 8న రాత్రి హిందూపురం మండలం చౌళూరు గ్రామంలో తన నివాసానికి కారులో వచ్చి దిగిన వెంటనే కాపుకాచిన ప్రత్యర్థులు కళ్లల్లో కారం కొట్టి వేటకొడవళ్లు, కత్తులతో కిరాతకంగా హతమార్చిన విషయం తెలిసిందే. మృతి చెందడానికి కొన్ని నిమిషాల ముందు రామకృష్ణారెడ్డి కొన్ని పేర్లు వెల్లడించారని తల్లి నారాయణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జ్ డిఎస్‌పి రమాకాంత్ దర్యాప్తు చేపట్టారు. రూరల్ సిఐ పనిచేసిన జిటి నాయుడు, పోలీసులు కూడా ఇందుకు కారణమని ఆమె మీడియా ఎదుట తీ వ్ర ఆరోపణలు చేయగా విచారణ అధికారిగా టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లును ఉన్నతాధికారులు నియమించారు. అప్పటి నుండి 5 ప్రత్యేక బృందాలు ఆంధ్రా, సరిహద్దు కరా ్నటకలో విస్తృతంగా వేట కొనసాగించి నిందితులను పట్టుకున్నారు. కేసులో ఎ-1 ముద్దాయిగా వున్న వరు అలియాస్ బోయ మంజునాథ్, ఎ-6 మహేష్, ఎ-7గా చాకలి రవి, ఎ-8 మురళి, ఎ-10 గోపి వీరంతా గతంలో రామకృష్ణారెడ్డి వద్ద పనిచేస్తూ సన్నిహితంగా మెలిగేవారని పోలీసుల దర్యాప్తులో వెల్లడించారు. మంజునాథ్, మహేష్‌లు కర్నాటక, ఆంధ్ర పోలీసుస్టేషన్లలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్‌గా వున్నారు. రామకృష్ణారెడ్డి వద్ద వీరిద్దరు గతంలో పనిచేసే సమయంలో ఆర్థిక వ్యవహారాలు బెడిసి కొట్టాయి. ఈ ఇద్దరిని అరెస్ట్ చేసేందుకు కర్నాటక పోలీసులకు రాము పలుమార్లు సహకరించాడని ఇతను అడ్డు తొలగించుకోవాలని వారు కక్షపెట్టుకున్నట్లు తెలిసింది. అదేవిధంగా శిష్యునిగా వున్న చాకలి రవితో కొన్ని పరిశ్రమల విషయాల్లో విభేదాలు తలెత్తడంతో అప్పుడు తనను చంపాలని ఆనాడు మంజునాథ్, మహేష్‌లను రాము కోరాడని రవి పోలీసులకు వెల్లడించినట్లు చెబుతున్నారు. దీంతో అతను కూడా హత్యలో కీలకంగా వున్నాడని పేర్కొ ంటున్నారు. గత శుక్రవారం వరకు ఒక కోణంలో కేసు విచారణ సాగుతుండగా వున్నట్లుండి ఎంఎల్‌సి పిఎ గోపి ప్రధాన నిందితులతో మాట్లాడిన ఆడియో టేపు ఒక్కసారిగా సోషల్ మీడియాలో వెలుగు చూడడంతో ఊహించని మలుపు తిరిగింది. అదేరోజు రాత్రి గోపిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మృతుని కుటుంబీకులు ఆరోపించిన ప్రధాన అంశాల్లో ఒక్కటి రాజకీయ హత్య మరొకటి పోలీసుల సహకారం. కాగా నిందితులను గురువారం ధర్మవరంలో అరెస్ట్ చూపించిన సందర్భంగా డిఎస్‌పి వెల్లడించిన దర్యాప్తు వివరాల్లో ఈ రెండు ఆరోపణలను ఏమాత్రం ప్రస్తావించకపోవడం గమనార్హం. ప్రధాన నిందితులు మాట్లాడుకున్న ఆడియో టేపులు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టగా అందులో రూరల్ సిఐ తమతో టచ్‌లో వున్నారని పేర్కొన్న విషయం అందరికి తెలిసిందే. కాగా హత్య జరిగిన మరుసటిరోజు సిఐ జిటి నాయుడు, ఎస్‌ఐ కరీంను ఉన్నతాధికారులు విఆర్‌కు పంపారు. అయితే పోలీసు విచారణలో మృతుని కుటుంబీకుల ప్రధాన ఆరోపణలకు స్పందించకపోవడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. పోలీసు అధికారులపై ఆరోపణల క్రమంలో అప్పటి రూరల్ అధికారులు ప్రమేయం వున్నట్లా లేదా అనే అంశాన్ని కూడా చెప్పకపోవడంపై రామకృష్ణారెడ్డి వర్గీయులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా హత్యకు పెద్దఎత్తున సొమ్మును ముట్టచెప్పారని ఎఫ్‌ఐఆర్‌లో చూపినప్పటికి ఎంత సొమ్ము ముట్టచెప్పారో ఎక్కడెక్కడ సేకరించారన్న మొదలగు విషయాలను అందులో చెప్పలేదని వారు పేర్కొంటున్నారు. రామకృష్ణారెడ్డిని భౌతికంగా నరికిపొడిచి చంపిన 5 మంది, మరో 5 మంది హత్యకు ప్లాన్ చేశారని 6 మంది నిందితులకు వివిధ రూపాల్లో సహకారం అందించారని పోలీసులు గుర్తించాని 16 మందిని అరెస్ట్ చూపి గురువార ం రాత్రి హిందూపురం న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చగా రిమాండ్‌కు ఆదేశించారు. మరో మహిళ సహకరించారని ఆమెను అరెస్ట్ చేయాలని పోలీసులు తెలిపారు. ఏది ఏమైనా రామకృష్ణారెడ్డి హత్య ఘటన హిందూపురంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపిలో కలకలం రేపింది. ప్రధాన నిందితుల్లో ముగ్గురు వైసిపి వారే వుండడం గమనార్హం. ఊహించని రీతిలో ఎంఎల్‌సి ఇక్బాల్‌కు పిఎగా పనిచేసిన గోపికృష్ణ హత్య కేసు ముద్దాయిల్లో ప్రధాన నిందితుల్లో ఒకరిగా అరెస్ట్ కావడంతో ఆ పార్టీని స్థానికంగా ఒక కుదుపు కుదిపింది. వైసిపిలో ఎంఎల్‌సి అనుకూల, వ్యతిరేక వర్గాల్లో రాష్ట్ర స్థాయిలో చాలా కాలంగా వున్న విభేదాలు రామకృష్ణారెడ్డి హత్య, ముద్దాయిల అరెస్ట్‌లో సూత్రదారులుగా వైసిపివారే వున్నారని పోలీసులు తేల్చడంతో వైసిపిలో మరింత అగ్గి రాజేసింది. రానున్న రోజుల్లో పార్టీలో ఆధిపత్యపోరు సమీకరణలు ఏలా మారనున్నాయన్నది అందరికి ఆసక్తిగా మారింది.

# సరికొత్తగా ఫార్మటివ్ పరీక్షలు...!



- ఎస్సీఈఆర్టీ నుంచి ప్రశ్నపత్రం
- ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో ఒకే విధానం
- నవంబర్ 2 నుంచి పరీక్షలు ప్రారంభం
- ఈ విద్యా సంవత్సరంలో ఇవే తొలి పరీక్షలు
- I నుంచి 8వ తరగతి వరకు క్లాస్ రూమ్ బేస్డ్ అసెస్మెంట్
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓఎంఆర్ షీట్
- విద్యార్థుల సామర్థ్యాలు అంచనా వేసేందుకు ప్రయోగం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి, భవిష్యత్ చదువులకు పాఠశాల స్థాయిలోనే పటిష్టమైన పునాదులు వేసేలా విద్యాశాఖ సరికొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టింది. యూనిట్ టెస్టుల స్థానంలో తీసుకొచ్చిన ఫార్మటివ్ పరీక్షలను సైతం తాజాగా క్లాసూమ్ బేస్డ్ అసెస్మెంట్ (సీబీఏ) పేరుతో మరింత పటిష్టంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 1 నుంచి 10వ తరగతి వరకు నవంబర్ 2 నుంచి 5వ తరగతి వరకు సీబీఏ-ఫార్మటివ్ పరీక్షలు నిర్వహించనున్నారు. 9,10 తరగతులకు గతంలో మాదిరే ఫార్మటివ్ పరీక్షలు నిర్వహిస్తుండగా, 1 నుంచి 8వ తరగతుల వారికి మాత్రం క్లాస్ రూమ్ బేస్ట్ అసెస్మెంట్ పేరిట పరీక్షలకు అంతా సిద్ధం చేశారు. పాఠశాల స్థాయిలో జరిగే పరీక్షల్లో తొలి సారిగా ఓఎంఆర్ షీటు వినియోగిస్తున్నందున, దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారులు కె.శామ్యూల్, మీనాక్షి ప్రత్యేక దృష్టి సారించారు.

**ఒకే విధానంలో పరీక్షలు :**

ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటి వరకు యాజమాన్యాల ఇష్టానుసారం పరీక్షలు నిర్వహించుకునేవారు. ప్రశ్న పత్రాలను కూడా వారే సొంతంగా తయారు చేసుకుని, ర్యాంకుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి పెట్టేవారు. ఇలాంటి వాటికి ఇక పూర్తి స్థాయిలో చెక్ పడినట్లే. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకే విధానంలో ఒకే సమయంలో ఫార్మటివ్, సమ్మెటివ్ పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. ప్రైవేట్ పాఠశాలల్లో సైతం ఎస్సీసీఈఆర్టీ రూపొందిన ప్రశ్నపత్రాలతోనే పరీక్షలు నిర్వహించనున్నారు.

**జాతీయ స్థాయిలో పోటీ పడేలా:**

నాడు-నేడు తో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేలా పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం విద్యా ప్రమాణాలు సైతం పెంచేలా కార్యక్రమాలు అమలు చేస్తోంది. జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలతో పోటీ పడేలా పరీక్షల విధానంలోనూ మార్పులు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే పాఠశాల స్థాయిలో ఓఎంఆర్ షీట్ విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. చైల్డ్ ఇన్ఫోలో నమోదైన వివరాల మేరకు పాఠశాల యూడైస్ కోడ్, విద్యార్థి పేరు, గుర్తింపు సంఖ్యతో ముద్రించిన ఓఎంఆర్ షీట్లను ఎస్సీ ఈఆర్టీ నుంచి డీసీఈబీ, అక్కడ నుంచి ఎమ్మార్సీలకు పంపించి, పరీక్ష జరిగే ముందు రోజు పాఠశాలలకు పంపించేలా తగిన ఏర్పాట్లు చేశారు. ఓఎంఆర్ షీట్లు కేవలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే ఇవ్వనున్నారు.

**మంచి నిర్ణయం : డీఈవో కె.శామ్యూల్**



పాఠశాల స్థాయిలో జరిగే పరీక్షల్లో ఇదో మంచి ఆలోచనగా చెప్పవచ్చు. పోటీ పరీక్షలన్నీ కంప్యూటర్ బేస్డ్, ఓఎంఆర్ షీట్ ఆధారంగానే జరుగుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఉన్నతాధికారులు ఇటువంటి ఆలోచన చేశారు. ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నందున, ఏమైనా ఇబ్బందులు ఎదురైనా, ఎంఈవో స్థాయిలో వాటిని సకాలంలో పరిష్కరించేలా ఏర్పాటు చేశారు.

**ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలి: డీసీఈబీ సెక్రెటరీ లోకేశ్వరరెడ్డి**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా పరీక్షల విధానంలో మార్పులు చాలా అవసరం. ఓఎంఆర్ విధానంపై పాఠశాల స్థాయి విద్యార్థులకు అవగాహన ఉంటేనే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చు. పరీక్షల నిర్వహణను ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలి. విద్యార్థులకు తగిన అవగాహన కల్పించాలి.

# ఎంపిఎఫ్‌సి గోడౌన్‌ల భూసేకరణ పూర్తీ చేశాం

**-నాడు-నేడు పనులపై నిరంతర పర్యవేక్షణ**

**-9 వారాల్లోగా ప్రాధాన్యత భవన నిర్మాణాలు పూర్తీ కావాలి : జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఇతర అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా నందు మూడవ విడత మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్(ఎంపిఎఫ్‌సి) గోడౌన్‌లకు సంబంధించి భూసేకరణ పూర్తీ చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ వివరించారు. గురువారం విజయవాడ నుండి బల్క్‌మల్క్ కూలింగ్ సెంటర్ యూనిట్‌లు, ఆటోమేటిక్ మల్క్ కలెక్షన్ యూనిట్‌లకు భూసేకరణ తదితర అంశాలపై రాష్ట్ర సహకార శాఖ కమీషనర్ అహ్మద్ బాబు అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ నందు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌తో పాటు డిఆర్‌ఓ కొండయ్య,పశుసంవర్థక శాఖ జెడి సుబ్రమణ్యం, మార్కెటింగ్ ఎడి మూర్తి, మార్కెటింగ్ డిఇ రఘునాథ్, పంచాయతీ రాజ్ ఎస్‌ఇ గోపాల్ రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, పశుసంవర్థక శాఖ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లాలో మూడవ విడత క్రింద 22 గోడౌన్‌లు మంజూరయ్యాయని, వాటికి సంబంధించి భూసేకరణ పూర్తీ చేసి సంబంధిత స్థలాన్ని అప్పగించడం జరిగిందన్నారు. మొదటి, రెండవ దశ యూనిట్‌లకు సంబంధించి గోడౌన్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రాధాన్యత క్రమంలో భవన నిర్మాణాలుసకాలంలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

**నాడు-నేడు పనులపై నిరంతరం పర్యవేక్షణ**

మనబడి నాడు-నేడు పనులపై నిరంతర పర్యవేక్షణ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు విజయవాడ నుండి నాడు-నేడు స్పెషల్ కమీషనర్ కాటమనేని భాస్కర్, మౌళిక వసతుల ప్రత్యేక అధికారి మురళీ, విద్యాశాఖ డైరెక్టర్ సురేకుమార్, చీఫ్ సెక్రెటరీ రాజశేఖర్‌లు సంయుక్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్‌తో పాటు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఇఓ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ, 1089 పాఠశాలల్లో నాడు నేడు పనులు సకాలంలో చేపట్టేలా చర్యలు చేపట్టామని, పనులు వేగవంతంగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలియజేశారు. ఆయా పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, వివిధ రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. సమస్యల కొరకు కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మని, ఉపాధ్యాయులు పూర్తీ స్థాయిలో హాజరు అయ్యేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు ఐఇ కో ఆర్డినేటర్ దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**9వారాల్లోగా ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు పూర్తీ కావాలి**

ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్‌ఆర్ ఆరోగ్య కేంద్రాలు, బల్కమిల్క్ కూలింగ్‌యూనిట్లు తదితర ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను 9 వారాల్లోగా పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాయలం నుండి గ్రామకంఠం భూముల రీసర్వే, ప్రాధాన్యత భనవ నిర్మాణాలు, జగనన్న స్వచ్ఛసంకల్పం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై కమీషనర్ కోనశశిధర్‌తో కలసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గోపాల కృష్ణ ద్వివేదితో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు పంచాయతీ రాజ్ ఎస్‌ఇ గోపాల్ రెడ్డి, డ్వామా పిడి రామాంజినేయులు, జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పంచాయతీ రాజ్ డిఇలు తదితరలు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీరాజ్ అధికారులతో ప్రాధాన్యత భవన నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 420 గ్రామ సచివాలయ భవన నిర్మాణాలకు గాను 217 పూర్తీయ్యాయని, మిగిలిన 203ను వెంటనే పర్తీ చేయాలని ఆదేశించారు. అలాగే 389 రైతుభరోసా కేంద్రాలకుగాను ఇప్పటి వరకు 163 భవనాలు పూర్తయ్యాయని, మిగిలిన 226 భవనాలను వెంటనే పూర్తీ చేయాలన్నారు. 293 ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి ఇప్పటి వరకు కేవలం 94 మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన 199 భవన నిర్మాణాలు సకాలంలో పూర్తీ చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు భవన నిర్మాణాల పురోగతి తక్కువగా ఉందని, ఆయా డివిజన్ల వారీగా కేటించిన లక్ష్యాలకు అనుగుణంగా ఎలాంటి అలసత్వం వహించకుండా ప్రతి వారం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అధికారుల క్షేత్ర స్థాయిలో వెళ్ళి తనిఖీలు చేయడం లేదని, తప్పనిసరిగా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని సూచించారు. ఇసుక, సిమెంట్ లేదనో, ఇతర కారణాలతో భవన నిర్మాణాలు నిదానంగా జరగడానికి వీలు లేదని, నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. గత నెలలో, ఈ నెలలో కేటాయించిన లక్ష్యాలను ఇంకా పూర్తీ చేయలేదని, వెంటనే లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పని చేసి నిర్మాణాలు పూర్తీయ్యేలాచూడాలని, తద్వారా జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# అమ్మకానికి అంగన్‌వాడీ పోస్టులు

**- కార్యాలయం ముందు నిరసన తెలియజేసిన తెలుగు తమ్ముళ్లు**
**- తోపులాట.. పోలీసుల రంగ ప్రవేశం**
**- అంగన్‌వాడీ నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్**
**- మాజీ ఎమ్మెల్సీ అరెస్టుకు తీవ్ర యత్నం..?**



ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎ మ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలుగు తమ్ముళ్లు



సిడిపిఓ నాగమల్లేశ్వరకు వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగు తమ్ముళ్లు

మడకశిర టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

అంగన్‌వాడీ నియామకాలలో అవకతవకలు జరిగాయని సిడిపిఓ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న టీడీపీ కార్యకర్తలను, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత, తోపులాట చోటు చేసుకుంది. ఇటీవల మడకశిర నియోజకవర్గంలో అంగన్‌వాడీ వర్కర్లు ఆయా పోస్టుల నియామకాల్లో అధికార పార్టీ ప్రజాప్రతినిధి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అర్హులకు మొండి చేయి చూపించారని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం స్థానిక శిశు సంక్షేమ కార్యాలయం ముందు తిప్పేస్వామి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ పోస్టుల నియామకాలు రద్దు చేసి తిరిగి నియామకాలు చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని ఐసిడిఎస్ కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే పోలీసులు వినతిపత్రాన్ని ఇవ్వడానికి మాత్రమే అనుమతిస్తామని ధర్నాకు అనుమతించమని అడ్డుతగలడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్న ఓ దశలో మాజీ ఎమ్మెల్సీని పోలీసులు కార్యాలయం ముందు మాట్లాడకుండా తీసుకెళ్లడానికి ప్రయత్నించిన సందర్భంగా తేదేపా కార్యకర్తలు, నాయకులు ఈలలు, కేకలు వేస్తూ పోలీసులపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ప్రజా ప్రతినిధులు, లంచాలు తీసుకోవడానికి అనుమతి ఉందా అంటూ పోలీసులను ప్రశ్నించారు. కార్యకర్తలు పోలీసుల దురుసు ప్రవర్తనపై టీడీపీ కార్యకర్తలు ఆగ్రోహోద క్తులై కార్యాలయం ముందుకు చొచ్చుకు పోవడంతో పోలీ సులకు, టిడిపి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. అయితే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కార్య కర్తలకు సర్దిచెప్పి ప్రసంగించ డానికి ప్రయత్నించినప్పుడు మరోమారు పోలీసులు అడ్డు తగలడానికి ప్రయత్నించి నప్పుడు మరలా ఉద్రిక్తత చోటు చేసుకుంది. మా నాయ కుడిని తాకితే సహించేది లేదని అతను మాకు దేవుడని చొచ్చుకు రావడం కనిపించింది. ఈ నేపథ్యంలో పోలీసులు మాట్లాడటానికి మాజీ ఎమ్మెల్సీకి అవకాశం ఇవ్వడంతో నాయకులు, కార్యకర్తలు శాంతించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గ ప్రజలు అంగన్‌వాడీ పోస్టుల కోసం పుస్తెలను తాకట్టు పెట్టి, భూములను అమ్మి లక్షలాదిరూపాయలు ఇచ్చి కొనుగోలు చేస్తే అభ్యర్థి నిజాయితీగా ఎలా పనిచేయగలుగుతారు.. దీన్ని తెలుగు దేశం పార్టీ ప్రశ్నించడం తప్పా..? బాధితుల తరుపున న్యాయ పోరాటం చేయడం తప్పా..? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అందరూ ఏక దాటిగాప్రశ్నించాలంటూ సమాధానమిచ్చారు. చివరికి దళితులకు చెందవలసిన పోస్టులను సైతం రోస్టర్ పద్దతిని మార్చి ఇతర వర్గాలకు మార్చి భారీ స్థాయిలో ముడుపులు స్వీకరించాలని ప్రయత్నించడాన్ని తాము తీవ్రంగా తప్పుపడుతున్నామని ఆయన మండి పడ్డారు. ప్రజల పక్షాన తెలుగు దేశం పార్టీ పోరాటం చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా ప్రతిపక్ష గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తున్నదని, ఈ విషయంలో తెలుగు దేశం పార్టీ వెనుకంజ వేసే ప్రసక్తే లేదని ప్రజల కోసం, ప్రజల పక్షాన పోరాటం చేయడానికి ఎప్పుడు టిడిపి సిద్దంగా ఉంటుందని ఆయన తెలిపారు. సిడిపిఓ నాగమల్లేశ్వరికి పోస్టులు రద్దు చేయాలని రోస్టర్‌పద్ధతిని క్రమంగా తప్పకుండా పాటించాలని ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించాలని ఆమెను డిమాండ్ చేశారు. ఇక్కడ జరిగిన విషయాన్ని తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సొంత జిల్లాలోని అంగన్‌వాడీ పోస్టుల నియామకంలో తీవ్రస్థాయిలో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్న ఆమె ఎందుకు స్పందించడం లేదని కూడా ఆయన ప్రశ్నించారు. శంకర్ లింగన్న బండ పాఠశాలలో స్వీపర్ పోస్టుకు సైతం వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారంటే ఇంతటి దౌర్జన్యమైన నీచమైన ప్రభుత్వం మరొకటి లేదని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు ఔట్‌సోర్సింగ్ కింద పనిచేస్తున్న ఉద్యోగులను సైతం తీసేసామంటూ బెదిరించి లక్షలాది రూపాయలు వసూళ్లకు పాల్పడుతుండటం కూడా దౌర్భాగ్యం అని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో అంగన్‌వాడీ నియామకాలలో భారీ అవినీతి చోటు చేసుకుందని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనోహర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, రొళ్ల మండల కన్వీనర్ దాసిరెడ్డి, కల్లుమరి సర్పంచు నాగరాజు, కౌన్సిలర్ నరసింహరాజు, తేదేపా నాయకులు, సుబ్బరాయుడు, కృష్ణమూర్తి, గురుమూర్తి, దాదు, మాజీ వైసీపీ ఎంపిపి గోపాల్, జయకుమార్, మాజీ వైస్ చైర్మన్ నాగరాజు, బాలకృష్ణ, కన్నా, మజ్జిగ వెంకటేష్‌నాయక్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ నేత మల్లారెడ్డి అంత్యక్రియలు



నివాళులు అర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

యాడికి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

సిపిఐ సీనియర్ నేత ఆర్.ఎన్.మల్లారెడ్డి అంత్యక్రియలు గురువారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. స్వగ్రామమైన యాడికి మండలంలోని వి.కొట్టాలపల్లిలో ఆ పార్టీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు కలిసి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఆర్ఎన్.మల్లారెడ్డి మృతదేహంపై సీపీఐ జెండాను కప్పి ఘన నివాళులు అర్పించారు. కమ్యూనిష్టు పార్టీకి ఆయన చేసిన సేవలు, త్యాగాలను ఈ సందర్భంగా స్మరించు కున్నారు. అంత్యక్రియల్లో వేములపాడు మాజీ సర్పంచులు వికె.విశ్వనాథరెడ్డి, వికె.ప్రదీప్‌రెడ్డి, గేట్స్ కళాశాల అధినేత వి.కె.పద్మజ, గజ్జల వాణి, వైకాపా నాయకుడు కొమ్మాప్రసాద్‌రెడ్డితోపాటు చుక్కలూరు విశ్వనాథ్ రెడ్డి, మండల సీపీఐ నాయకులు రంగయ్య, నీలూరు లక్ష్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. మల్లారెడ్డి కుమారులు ప్రబోధ, విద్యానందలను పలువురు పరామర్శించి, ఓదార్చడం జరిగింది.



ఆర్ఎన్.మల్లారెడ్డి
















# ఆర్‌డిటి ఆసుపత్రి దగ్గర కొనసాగుతున్న ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్

- కళ్యాణదుర్గం టీడీపీ పార్టీ కార్యాలయంలో కొనసాగుతున్న అన్న క్యాంటీన్-2 - ప్రతిరోజుమధ్యాహ్నం 1 గంటలకు వడ్డిస్తారు



ఆర్డిటి ఆసుపత్రి వద్ద అన్నం వడ్డిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కేంద్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు ఉన్నం హానుమంతరాయ చౌదరి, వారికుమారుడు ఉన్నం మారుతి చౌదరి ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఉచిత భోజనం ఏప్రిల్ 20న ప్రారంభించారు. ఆసుపత్రికి విచ్చేసి వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన వారు అదే విధంగా మారుమూల గ్రామం నుంచి పట్టణంకి వివధ ప్రభుత్వ కార్యాలయాలకు, బ్యాంకులకు, వివిధ పనులకు వచ్చే నియోజకవర్గ ప్రజలు అన్నదానం సద్వినియోగం చేసుకున్నారు. కళ్యాణ దుర్గం పట్టణంలోని మున్సిపాలటీ కేంద్రంలో ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ఉచిత భోజనం కార్యక్రమం కొనసాగుతూ ఉంటుందని, ఇందులోభాగంగానే ఆర్డిటి ఆసుపత్రి దగ్గర నేటికీ 159వ రోజు రాయలదొడ్డి సుధాకర్, గూబనపల్లి రమేష్, పాపంపల్లి లావణ్యకుమార్,బేల్దారి రామాంజినేయులు ఎన్టీఆర్ అన్నక్యాంటీన్ ఉచిత భోనం వడ్డించారు. అదే విధం పార్టీ కార్యాలయం దగ్గర మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మల్లిపల్లి నారాయణ, మల్లిపల్లి నాగభూషణ్, మాజీ డీలర్ చౌడప్ప భోజనం వడ్డించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 1:00 పిఎం నుంచి కొనసాగుతోందన్నారు.



టిడిపి కార్యాలయం వద్ద అన్నం వడ్డిస్తున్న దృశ్యం

# పంట కోత ప్రయోగం

శెట్టూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : సాదారణ పంట కోత ప్రయోగం(వేరుశనగ)లో భాగంగా పంట కోత నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విఆర్ఓ, విఆర్ఎ, విహెచ్ఎస్, రైతులు అలాగే సర్పంచులు పాల్గొనడం జరిగింది. తనిఖీ అధికారిగా సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్), కళ్యాణదుర్గం ఎడిఎ ఎన్.యల్లప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఆర్ఓ రామాంజినేయులు, విఆర్ఎ ఈరన్న, విహెచ్ఎల్ బి.రమణ, నీల్‌కుమార్, సర్పంచ జి.ఈరన్న, రైతులు సోమశేఖర్, శివల ఆధ్వర్యంలో చిన్నంపల్లి గ్రామంలోని రైతు ఎన్.రాజప్ప పొలం సర్వే నెంబర్ 567-1లో పంట కోత ప్రయోగం నిర్వహించగా 1.500 కిలోగ్రాములు వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా శెట్టూరు మండల వ్యవసాయ విస్తీర ణఅధికారి కె.ఆంజినేయులు (ఎఇఒ)లు వేటకల్లు గ్రామం రైతు చాకలి అంజినమ్మ-వీరభద్రప్ప పొలం సర్వే నెంబర్ 602-2 పంటకోత ప్రయోగం నిర్వహించగా 0.750 కి.గ్రామ వచ్చినట్లు తెలిపారు.

# 28న ఎమ్మార్పిఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమావేశం



టైగర్‌వన్నూరు స్వామి మాదిగ

శెట్టూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం నియోజకవర్గంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, దళితులకు మంజూరు చేసిన ఇంటి పట్టాల స్థలాలలో దౌర్జన్యంగా అగ్రకుల పెత్తందారులు ఇంటి నిర్మాణాలు చేస్తూ ఆక్రమించుకుంటున్నారు. దళిత రైతుల పొలాలకు రస్తా విడకుండా అడ్డుపడుతూ, దౌర్జన్యంగా దాడులు చేస్తున్నారు. పోలీసు అధికారులు అగ్రకుల పెత్తందారులతో చేతులు కలిపి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తదితర కేసులను నమోదుచేయకుండా, స్టేషన్ బెలబుల్ కేసులు నమోదు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని, నీరు కారుస్తున్నారని టైగర్‌వన్నూరుస్వామి మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి సమస్యలపై ఉద్యమ కార్యచరణలో భాగంగా ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈ నెల 28వ తేదిన శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ కళ్యాణదుర్గంలో నియోజకవర్గస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం డిఎస్పీ, ఆర్డిఓని కలిసి దళిత సమస్యలపై వినతిపత్రాలు అందజేయడం జరుగుతుంది. కావున నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, కార్యదర్శిళు ముఖ్య నాయకులు తప్పక హాజరు కావాలని ఎమ్మార్పిఎస్ క ళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ పిలుపునిస్తూ, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు అక్కులప్ప మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్‌కుమార్ మాదిగ, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు తిమ్మరాజు మాదిగ హాజరవుతారన్నారు.

# చంద్రన్న స్పూర్తితో బాధితుడికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 27 ప్రభాత వార్త : నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం సంతేకొండాపురం గ్రామంకు చెందిన ఐటిడిపి ఛాంపియన్ వడ్డే తిమ్మరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన అంతనికి వైద్య ఖర్చుల నిమిత్తం చంద్రన్న స్పూర్తితో ఉమన్న ఆర్థిక సాయం రూ.10వేలు అందించారు. తెలుగు దేశం పార్టీ అన్ని విధాలా ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు తెలియజేసిన కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, అంకె ఓబులేసు, ముప్పులకుంట సర్పంచ వెంకటేషులు, మాజీ సర్పంచు నల్లమాల, సీనియర్ నాయకులు, అక్కన్న, హనుమంతరాయుడు, బాబు, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



చెక్కు అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 27 ప్రభాతవార్త : మండలంలోని కోడిపల్లి పంచాయతీ పరిధిలోని విబూతిపల్లి గ్రామానికి చెందిన గొల్ల శ్రీకాంత్‌కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 65 వేల రూపాయల చెక్కును గురువారం సర్పంచ మంజునాథ్, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, వైస్ఎంపిపి అంజిరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి చేతుల మీదుగా పంపిణీ చేశారు. శ్రీకాంత్ 2021 మార్చి 4న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అయితే చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక సో_మత లేక ఇబ్బందులు పడుతుండేవాడు. ఆ సమయంలో ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మండల కన్వీనర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కోడిపల్లి గ్రామ సచివాలయంలో చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శంకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, తండ్రులను కోల్పోయి అనాధలై ఇద్దరు బాలికలు

- కరోనా రక్కసితో ప్రాణాలు కోల్పోయిన తల్లి, అనారోగ్యంతో (టిబి)తో మరణించిన తండ్రి - ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల విన్నపం



తల్లి, తండ్రి ఇద్దరు చనిపోవడంతో అనాధలుగా మిగిలిన బాలికలు

శెట్టూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : మండలంలోని బసంపల్లి గ్రామానికి చెందిన మధుసూధన్‌చౌదరి భార్య పద్మావతిలు వ్యవసాయం పనులకు వెళ్లి కుటుంబ పోషణ సాగించే వారు. ఈ క్రమంలో కరోనా రక్కసి విలయతాండవంలో పద్మావతి కరోనా భారిన పడి మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు కూడా ఉన్నారు. అప్పటి నుంచి భర్త ఇద్దరి కూతుళ్లను పనులకు వెళ్లి వారిని పోషించేవారు. అయితే కాలం కాటువేసింది. మధుసూధన్ చౌదరి కూడా టీబి అనారోగ్యంతో మంచాన పడి బుధవారం రోజు మృతి చెందడంతో ఆ ఇద్దరు బాలికలు అనాధలుగా మారారు. ఇకపై వీరి పరిస్థితి తలుచుకుంటేనే చలించిపోయేలా ఉంది. ఉన్న ఇద్దరు బాలికలు ఎటూ వైపు వెళ్లాలో కూడా అర్థం కాకుండా ఉంది. ఎలాగైనా ప్రభుత్వం స్పందించి ఇద్దరి బాలికలకు దారి చూపేలా వారిని ఆదుకోవాలని బసంపల్లి గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కణేకల్లు ఎన్జీఓ తాలూకా అధ్యక్షులుగా జైతున్‌బి, కార్యదర్శిగా అనంతరాజు



ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు

కణేకల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : జిల్లాలోని ఎన్జీఓ హోంలో కణేకల్లు తాలూకా ఎన్జీఓ ఎన్నికలు జిల్లా అధ్యక్షులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలకు జిల్లా కోశాధికారి బషీర్ అహ్మద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో తాలూకా అధ్యక్షులుగా జైతున్‌బి, కార్యదర్శిగా అనంతరాజుతోపాటు 9 మంది ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ పాల్గొన్నారు.

# ఎన్‌జిఓ నూతన అధ్యక్షురాలుగా జైనాబీ ఏకగ్రీవం



నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న జిల్లా కమిటీ పెద్దలు

బొమ్మనహాళ్, అక్టోబర్ 27 ప్రభాతవార్త : బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల ఎన్జీఓ అధ్యక్షురాలిగా బొమ్మనహాల్ పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఎన్.జైనాబీ నూతనంగా ఎన్నిక చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రెండు మండలాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు నాన్ గెజిటెడ్ సిబ్బందిని కలుపుకుని యూనిట్‌ను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. అందరి అభిప్రాయాల మేరకే అధ్యక్షులుగా జైనాబీ అసోషియేట్ ప్రెసిడెంట్ ఛల్లా కిషోర్‌కుమార్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్‌లు బి.చిరంజీవి, ఎం.శ్రీహరి, శరత్‌చంద్ర, సెక్రెటరీలు అనంతరాజు, జాయింట్ సెక్రెటరీ డిపి యుగంధర్, కెకె.వెంకటేషులు, బి.రాజేష్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ ఉమన్, బి.సిద్దేశ్వరి, ట్రెజరర్ ఎస్.నీలకంఠనాయుడు వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు వారు తెలిపారు. జిల్లా ఎన్జీఓస్ జిల్లా సెక్రెటరీ చంద్రమోహన్, జిల్లా ట్రెజరర్ బషీర్, జిల్లా ఎన్జీఓల అసోషియేషన్ రవి వీరందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ.. మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యవసాయం పెట్టుబడులు తగ్గించి దిగుబడులు సాధించడమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

- ఎరువులు మందు దుకాణా డీలర్లకు శిక్షణ తరగతులు ఆరంభించిన ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

కణేకల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కణేకల్లు పట్టణంలోని హానుమంత రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎరువులు, మందుల విత్తన షాపుల డీలర్లకు వ్యవసాయ విస్తరణ సేవలలో యోగ్యతా పత్రమునకై ఉత్పాదకాలు విక్రయ దారులకు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి శుక్రవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం రైతులు వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి అధిక దిగుబడులు సాధజంచడమే ధ్యేయంగా వ్యవసాయ ఉత్పాదకాలు విక్రయదారులకు నిష్ణాతుల చేత శిక్షణ తరగతులు ప్రారంభించి వారికి సంవత్సరం పాటు సమగ్ర పంట యాజమాన్య పద్దతులు, ఆధునిక యాంత్రిక వ్యవసాయం, సమగ్ర పంట పోషక యాజమాన్యం, నేల పరీక్షలు, పంటల రోగ నివారణ చర్యలు, నీటి యాజమాన్య పద్దతులపై సక్రమమైన సలహాలు సాంకేతిక సలహాలు అందించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు సమాంతర వ్యవసాయ పరిజ్ఞానవంతులుగా తీర్చి దిద్దేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదదునట్లు సూచించారు. ప్రతిరైతు తాము సాగు చేసిన పంటకు రోగాలు ఆశిస్తే ముందుగా ఎరువుల మందుల దుకాణాలను ఆశ్రయించి క్రిమిసంహారక మందులను తీసుకెళ్ళ పంటలకు పిచికారి చేయడం పరిపాటిగా మారిపోయింది. డీలర్లలో సంపూర్ణమైన పరిజ్ఞానం పెంపొందించితే రైతులకు సక్రమమైన క్రిమి సంహారక మందులు అందించగలుగుతారనే సదుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం డీలర్లకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసిందన్నారు.

# వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలని తహశీల్దార్‌కు వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న వడ్డెర్లు

చిలమత్తూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం సీనియర్ నాయకులు కొల్లకుంట అంజనప్ప ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర్లు రాళ్లు కొడుతూ, బావులు తవ్వుతూ, కేబులు పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. స్వాతంత్ర ం వచ్చి 75 సంవత్సరాలు అయినా ఇప్పటికి వడ్డెర్లకు న్యాయం జరగలేదనా ్నరు. 1978లో డిఎన్‌టిలో వున్న యానాదులు, లంబాడీలు, ఎరుకులు, వడ్డెర కులాలు అయితే వడ్డెర కులం మినహా మిగిలిన మూడు కులాలను ఎస్‌టిజాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది వున్న వడ్డెర్లను బిసి జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఉద్యమాలు చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వర్థప్ప, మాజీ ఎంపిటిసి సూర్యనారాయణ, కొండప్ప ఆదినారాయణప్ప, బండి నారాయణప్ప, శివకుమార్, పాత చాములపల్లి చంద్ర, కృష్ణమూర్తి, ధను, కవి, సుధాకర్, లక్ష్మీనారాయణ, డాబా చంద్ర, గోవిందప్ప, నాగార్జున, జయచంద్ర, శ్రీనివాసులు, మోరంపల్లి శీన, మంజుభాస్కర్, భూపసముద్రం శీన, ఆదేపల్లి చంద్ర, అంజి, రాజు, వెంకటనారాయణ, జగదీష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి ధనలక్ష్మీ పూజలో పాల్గొన్న బండి కిష్టప్ప



భోజనం వడ్డిస్తున్న బండి కిష్టప్ప

రాయదుర్గంటౌన్, అక్టోబర్ 27 ప్రభాత వార్త : నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు నాయకులు బండి కిష్టప్ప పట్టణంలో పై గేరి హమాలి యూనియన్ అధ్యక్షుడు కురువ గురు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ధనలక్ష్మీ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని బస్టాండ్‌లో యూనియన్ కార్యాలయ భవనంలో నిర్వహించిన దీపావళి ధనలక్ష్మీ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, న్యాయ సలహాదారులు రవిచంద్ర, ఉప కార్యదర్శులు పై తోట రఘు, వాల్మీకి పవన్‌కుమార్ తదితర సభ్యులు మిత్రులు న్యాయవాదులు సూర్య జాన్సన్ రఘునాయర్‌తో కలిసి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హమాలి యూనియర్ భవనం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బండి కిష్టప్ప మాట్లాడుతూ హమాలీలు రోజంతా ఎంతో కష్టపడతారు. కష్టపడగా వచ్చిన సొమ్మును వ్యసాలకు దుబారా ఖర్చు చేయకుండా పొదుపు చేసి భార్య బిడ్డలతో సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో రాయదుర్గం తహశీల్దార్ మారుతి, హమాలి యూనియన్ సభ్యులు ఆయా సంఘాల యూత్ లీడర్ హరీష్, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్ లక్ష్మీనారాయణ, హామాలి యూనియన్ సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేటిఎస్ కళాశాలలో క్లీన్ ఆంధ్రప్రదేశ్‌పై అవగాహన కార్యక్రమం



మాట్లాడుతున్న చైర్ పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త : గురువారం రాయదుర్గం పట్టణం కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ పొరాళ్ళ శిల్ప హాజరైయ్యారు. ఇందులో భాగంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్లీన్ ఆంధ్రప్రదేశ్ నందు భాగస్వాములై చెత్తను బయటకు గానీ కాలువల్లో వేయకుండా తడి చెత్త పొడి చెత్త, ప్రమాదరకమైన చెత్తను వేరు వేరుగా చేసి పారిశుద్ధ కార్మకులకు అందించే విధంగా ప్రజకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే ప్రతి కుటుంబానికి మూడు చెత్త బుట్టలు అందించామన్నారు. పరిశుభ్రమైన రాయదుర్గం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణం నందు చెత్తను ప్లాస్టిక్ కవర్లు లేకుండా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ వార్డు కౌన్సిలర్లు శ్రీ లక్ష్మీ, పద్మ, శారద, పోరాళ్ళ గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, వార్డు ఇంచార్జులు పోరాళ్ళ శివ, శ్రీరామ్‌రెడ్డి, రామంజినేయులు, అధ్యాపకులు హెల్త్ అసిస్టెంట్ శానటరీ సచివాలయ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానంలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవ్



క్రీడా మైదానంలో మద్యం బాటిళ్లు చూపిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలో జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ మైదానంలో రోజు ఆకతాయిలు రాత్రి పూట మద్యం సేవించి ఎక్కడ పడితే అక్కడ మద్యం బాటిల్స్ ప్లాస్టిక్ గ్లాసులు వేసి ఆ ప్రాంతమంతా కలుషితం చేస్తున్నారని క్రికెట్ ఆడే స్థానిక యువకులు ఆవేదన చెందుతూ దీనిపై మునిసిపల్ అధికారులు పోలీసు అధికారులు సిబ్బంది ఆకలాయితలపై చాక చక్యంగా దాడి చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పట్ట ప్రజలు కొంత మంది స్థానికులు ఉదయం వేళ సాయంత్రం వేళ ఆ మైదానంలో వాకింగ్ చేస్తూ ప్రశాంత కోరుకునే ఇలాంటి స్థలంను మద్యం ప్రియులు కొంత మంది కలిసి నాశనం చేస్తున్నారని వీరి నుంచి ఆ ప్రాంతమును కాపాడి అధికారులు ఆ స్థలంలో మద్యం సేవించరాదు. దూమపానం చేయరాదని ఒక బోర్డును ఏర్పాటు చేయాలని సూర్య సేవా సమితి ప్రెసిడెంట్ సి. మల్లికార్జున స్మార్ట్ ఫ్రెండ్స్ గ్రూప్ ప్రెసిడెంట్ సి. మల్లికార్జున కుమార్, అశోక్‌కుమార్, తాయి సుబ్బయ్య, ఐటి ఫణి, మహేష్, లాయర్ హరికృష్ణ, టీచర్ రాజ్‌కుమార్ తదితరులు కోరారు.

# అంధ విద్యార్థులకు దగ్గాడ్స్ టీం ఆర్థిక చేయూత



అంధ విద్యార్థులకు ఆర్థిక చేయూత నిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని భం భం స్వామి గుడి దగ్గర ఉన్నటువంటి అంధ విద్యార్థులకు దగ్గాడ్స్ టీమ్ అన్నదానం, నిత్యవసర సరుకులు ఇతరాత్ర వస్తువలు అందజేశారు. అనంతరం వారికి ఉన్న సమస్యలు తెలుసుకుని మా వంత సహాయంగా మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని దగ్గాడ్స్ ప్రేమ్ తెలియజేశారు. ఈ పిల్లలతో కలిసి ఇలా ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్, చిన్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు



ఓటరు నమోదు స్లిప్‌లను చూపుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కళ్యాణ దుర్గం మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆదేశానుసారం ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం కుందుర్పి మండల మలయనూరు గ్రామ పంచాయితీలో నిమగ్నమైన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగు మహిళా నాయకురాళ్లు సుశీలమ్మ, మమతమ్మ, రామ్మూర్తి, జగన్నాథ్, గంగాధర్, వీరన్న, హనుమంతు, కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ బెస్ట్ బూత్ కన్వీనర్ ప్రసాద్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలతో భవిష్యత్తు అంధకారం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కమీషనర్ నాగలక్ష్మి

హిందూపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మత్తు పదార్థాలు వాడడం వల్ల భవిష్యత్తు అంధకారమవుతుందని రాష్ట్ర సెబ్ జాయింట్ కమీషనర్ నాగలక్ష్మి అన్నారు. గురువారం హిందూపురం బిట్ కళాశాలలో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్‌లు మాట్లాడుతూ డ్రగ్స్ విద్యార్థుల జీవితాలు నాశనం చేయడమే కాకుండా ఆ కుటుంబాన్ని మానసిక్షోభకు గురిచేస్తుందన్నారు. విద్యార్థులు భవిష్యత్తుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మత్తు రహిత దేశం నిర్మాణం కొరకు యువత సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం జాయింట్ కమీషనర్, సూపరింటెండెంట్‌లను సెబ్ అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ లక్ష్మీదుర్గయ్య, సిఐ శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చండి



డిటికి వినతిపత్రం అందచేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

హిందూపురం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలని గురువారం హిందూపురం వడ్డెర సంఘం నాయకులు డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల జనాభా వున ్న వడ్డెర్లను గుర్తించి ఎస్‌టి జాబితాలో చేర్చాలన్నారు. వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు గత ప్రభుత్వ హయాంలో సత్యపాల్ కమిటీ కూడా ఏర్పాటు చేశారన్నారు. వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో కొల్లకుంట అంజనప్ప, నాగరాజు, రంగప్ప, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

పరిగి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ సచివాలయం సిబ్బందికి సూచించారు. గురువారం పరిగి మండలం హొన్నంపల్లి గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డులు, సంక్షేమ పథకాలు అమలు పట్టికను పరిశీలించారు. అనంతరం పథకాల అమలుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, వున్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించండి

హిందూపురం టౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఇంత వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మంజూరు చేయలేదని పాఠ్యపుస్తకాలు లేక విద్యార్థులు ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విద్యార్థులకు మంచి విద్యను అందించడంలో విఫలమై హంగులు, ఆర్భాటాలకు పరిమితమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, హర్షకుమార్, భగత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వారోత్సవాలు



ర్యాలీలో పాల్గొన్న ఎంపిడిఓ లక్ష్మినారాయణ ఎంఈఓ అరుణమ్మ తదితరులు

కనగానపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని మామిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ సమైక్యత దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులచే సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలతో ర్యాలీగా వెళ్లి నాలుగు రోడ్లకూడలిలో మానవ హారం చేశారు. ఈ సందర్భంగాఎంపిడిఓ లక్ష్మినారాయణ, ఎంఈఓ అరుణమ్మలు మాట్లాడుతూ.. దేశ ఉక్కు మనిషి సార్ధర్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమైక్యతకు ఎన్నో సేవలు త్యాగాలు చేశారని ఈ సందర్భంగా వారి సేవలను వారు కొనియాడారు. ఆయన చూపిన బాటలోనే ప్రస్తుతం దేశమంతా సమైక్యంగా ఉన్నారని అదే స్ఫూర్తితో అందరూ ముందుకు వెళ్లాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ అంజన, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సర్టిఫికెట్ల కొరకు ఎంఇఓ కార్యాలయంను సంప్రదించండి

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త

పుట్టపర్తి పరిధిలోని కర్ణాటకనాగేపల్లిలో ఉండే సాయి కృప ఇంగ్లిష్‌మీడియం స్కూల్ విద్యార్థులు తమ సర్టిఫికెట్ల కొరకు పుట్టపర్తి విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు సంప్రదించాలని ఆ పాఠశాల కరస్పాండెంట్ ఓ.సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. శ్రీసాయికృప ఇంగ్లిష్‌మీడియం స్కూల్‌ను 2019-20 సంవత్సరంలో తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని, ప్రస్తుతం ఆ పాఠశాలనుండి 26-10-2022 నుండి పూర్తి స్థాయిలో మూసి వేయడంతో స్కూల్‌కు సంబంధించిన రికార్డులన్నీ పుట్టపర్తి మండల ఎంఇఓకు అందజేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. కావున విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించిన ఏదైనా రికార్డులు ఎంఇఓ కార్యాలయ అధికారుల నుండే పొందాల్సిందిగా ఆయన కోరారు.

